01ATP10FFF_01ATP10FFF.qxd 10-01-2023 PM 10:37 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 11 జనవరి 2023 పేజీలు : 04

సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మాణాలు వేగవంతం చేయండి

- సచివాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్

హిందూపురం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త

నిర్మాణంలో వున్న సచివాలయ భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ హిందూపురం మండలంలోని కిరికెర-1,2,3 సచివాలయాలను, నింకంపల్లి రేషన్‌షాపు, బాలంపల్లిలోని భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో సేవలు మరిన్ని పెంచాలని సచివాలయానికి వస్తున్న సర్వీసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదేశించారు. సచివాలయం ఉద్యోగులు నిర్ణీత సమయంలో బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదుచేయాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు అన్ని పథకాల్లో లబ్ది చేకూరేలా జాగ్రత్తగా పరిశీలన చేయాలని సూచించారు. అదేవిధంగా నాణ్యమైన బియ్యాన్ని, నిత్యావసరవస్తువులు ప్రజలకు అందించేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ నరేంద్ర, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

జల్లికట్టు, కోడి పందేలు, జూద క్రీడలు జరగకుండా నిఘా వేసి చర్యలు తీసుకోండి

- జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధుల్లో 30 పోలీసు యాక్టు అమలు చేయండి

- సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకుని సంక్రాంతిని సంతోషాల మధ్య జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి - అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

అనంతపురం క్రైం, జనవరి 10 ప్రభాతవార్త

అనంతపురం రేంజ్ పరిధిలో ఎక్కడా కూడా జల్లికట్టు, కోడి పందేలు, జూద క్రీడలు జరగకుండా నిఘా వేసి పటిష్ట చర్యలు తీసుకోవాలని డిఐజి ఎం.రవి ప్రకాష్ ఆదేశాలు జారీ చేశారు. కోడి పందేలు, జల్లికట్లు, జూదం క్రీడలు నిర్వహించడం నిషేదమని, ఎవరైనా వీటి జోలికెళ్లినా, ఆడినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని పేర్కొంటూ ఆయన మంగళవారం ప్రత్యే క ప్రకటన విడుదల చేశారు. సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకుని భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని రేంజ్ పరిధి లోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని సిఐలు, ఎస్సైలు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి నిషేధిత జూదాలు, క్రీడలు, జరగ కుండా ఉండేలా సమాయత్తం చేయాలన్నారు. సంబంధిత డిఎస్పీలు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ పక్కాగా కొనసాగిం చాలన్నారు. కోడి పందేలు, జల్లికట్టు, ఆటలు జరిగే వీలున్న ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కోడి పందేలు, జల్లికట్టులపై కేసులున్న వారిని ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. కోళ్లకు కత్తులు కట్టి పందేలు ఆడటం, జన సమూహాల మధ్యన ఎద్దుల ను రెచ్చగొట్టి కట్టడి చేయడంలో భాగంగా హింసించడం తదితరాలన్నీ మూగ జీవాలను హింసించడమే అవుతుందన్నారు. 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందన్నారు. అనంతపురం రేంజ్ పరిధిలో ఏ ప్రాంతంలోనైనా జల్లికట్టు, కోడిపందేలు, జూద క్రీ డలు జరుగుతున్నా జరిగే వీలున్నా వెంటనే డయ ల్ 100కు ఫోన్ చేయాలని డిఐజి విజ్ఞప్తి చేశారు. సత్వరమే చర్యలు తీసుకుంటామని, సమాచారం చేరవేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

కౌలు రైతులకు అవగాహన సదస్సు - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

గార్లదిన్నె, జనవరి 10 ప్రభాతవార్త

శ్రీవేంకటరాముడు ఎడిఎ గార్లదిన్నె మండలంలో కౌలు రైతుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడిఏ వెంకటరాముడు ఆదేశాల మాయలకు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ నిర్వహించగా ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పాల్గొని మాట్లాడుతూ.. జీవన రేఖ హెల్పలైన్ నెంబర్స్ 08554-297328, 9490900800 జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు పథకాలు సందేహాలు ఏవైనా ఉంటే ఈ హెల్పలైన్ నెంబర్‌కి కాల్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో కౌలు రైతులు కచ్చితంగా సిసిఆర్‌సి కార్డు తీసుకోవాలని, కార్డు ద్వారా కౌలు రైతులు పంట రుణాలు తీసుకోవాలని, కౌలు రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని, కౌలు రైతులకు భూ యజమానులు మిగతా రైతులు సహకరించాలని కోరారు. కౌలు రైతులు-పంట సాగు చేసుకుని పంట నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ప్రభుత్వ పతకాలు ఆయన రైతు భరోసా, సున్నవడ్డీ పంట రుణాలు, పంటల భీమా, విత్తనాలు, ఎరువులు పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది ఎఈఓ స్రవంతి, విహెచ్ ఎలు ఫరేశా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు కుటుంబాలకు ముగ్గుల పోటీలు

- జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోటీలు నిర్వహించిన అదనపు ఎస్పీలు

అనంతపురం క్రైం, జనవరి 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు కుటుంబాలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అదనపుఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హనుమంతు (ఏఆర్)లు పోటీలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐపిఎస్ అధికారుల భార్యల సంక్షేమ సంఘం సంకల్పం, రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ ఉత్తర్వులతో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా పోలీసు కుటుంబాలకు చెందిన 19 మంది పాల్గొన్నారు. అమర వీరుల స్తూపం ముందున్న ప్రదేశంలో పోటాపోటీగా ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఈ పోటీలలో మొదటి, రెండు, మూడవ స్థానాలలో నిలిచిన వారికి జిల్లాఎస్పీ సతీమణిచేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ రోజు ముగ్గుల పోటీలలో పాల్గొన్న అందరికీ అదనపు ఎస్పీలు మె మెంటోలు అందజేశారు. ఈ కార్య క్రమంలో అనంతపురం ఇన్ చార్జ్ డిఎస్పీ ఎస్.మహబూబ్‌బాషా, దిశా డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏఆర్‌డి ఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీసిఐ ఇందిర, ఆర్ఐ హరికృష్ణ, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్, బాలాజీ నాయక్, పురుషోత్తం, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యు లు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పా ల్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులను తిలకిస్తున్న అదనపు ఎస్పీలు

జగన్మోహన్‌రెడ్డి పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, జనవరి 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార మరో 30 ఏళ్ళు ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పరదిలోని 4వ వార్డులో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ము ద్రించిన బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యు న్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహ న్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ మా ర్గదర్శకులుగా నిలుస్తున్నా రని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభి క్షంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావ నూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర మైనార్టీసెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిబిఎస్ ఆసిఫ్, నాయకులు జానకి రామిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, జోజోడే కుమార్, నీలూరు రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, అనుంపల్లి సూరి, తవిశెల కృష్ణారెడ్డి, మునగల రంగనాయకులు, పార్వతీశ్వర్‌రెడ్డి, నక్కా ఓబుళేసు, రామచంద్ర, ఆనంద్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

అభిమానించిన వారినే అవమానించారని..!

వైకాపా తీర్థం పుచ్చుకున్న జేసీ ప్రధాన అనుచరులు

తాడిపత్రి, ప్రభాతవార్తః జేసీ కుటుంబానికి దారి చూపి ఆదరించిన తమ దగ్గరి బంధువు సీవీ రమణారెడ్డిని అవమానకరంగా మాట్లాడారనే ఆవేదనతోనే తాము వైకాపాలో చేరుతున్నట్లు నరసాపురానికి చెందిన జేసీ ప్రధాన అనుచరుడు, తెదేపా నాయకులు రామాంజినేయులు రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నరసాపురం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయలచెరువు రమణారెడ్డిల సమక్షంలో ఆయన వైకాపా కండువా కప్పుకున్నారు. తనతో పాటు 200 మంది కార్యకర్తలతో ఆయన తెదేపాను వీడి వైకాపాలో చేరారు. స్థానిక చౌడేశ్వరి గుడి వద్ద పెద్దారెడ్డికి, సీవీ రమణారెడ్డికి ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా తన ఇంటి వద్దకు తీసుకొని పోయారు. అనంతరం కండువాలు కప్పి రామాంజనే యులురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మురళి, పెద్దిరాజు, రమణ, నాగేష్, గోపాల్, పెద్దన్న, బుల్లబ్బాయి తదితరులను ఎమ్మెల్యే పెద్దారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామమూర్తిరెడ్డి, నాయకులు ప్రణయ్‌రెడ్డి, రవి, వేమనాథరెడ్డి, అశోక్‌రెడ్డి,శివకేశవరెడ్డి, సజ్జలదిన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి నవరత్నాలతోనే సాధ్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి, జనవరి 10 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతోనే సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సి.లక్ష్మ ంపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహోన్నత ఆశయంతో సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతమని, అమలు పరిచిన విధానం అందరిని ఆలోచింప చేశాయని, ఒకవైపు అభివృద్ధి పథకాలను వివరిస్తూ మరోవైపు గ్రామంలోని సమస్యలను తెలుసుకుంటూ గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సర్పంచు పద్మనాభరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలా రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, బలరాముడు, చందన శివ, వెంకటరామిరెడ్డి, తలారి నాగేష్, రషీద్, సంజీవరాయుడు, సుబ్బయ్య, యాడికి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

41వ వార్షిక సాంస్కృతిక క్రీడా సమ్మేళనానికి సర్వం సిద్ధం

- సత్యసాయి హిల్‌వ్యూ స్టేడియం - పుట్టపర్తిలో నేడు సాంస్కృతిక క్రీడా సమ్మేళనం

ముస్తాబైన క్రీడా సమ్మేళన వేదిక, హిల్‌వ్యూ స్టేడియంలో తర్ఫీదు అవుతున్న విద్యార్థులు

పుట్టపర్తి, జనవరి 10, ప్రభాతవార్త

విద్యలో విలువలను మేళవించి బోధించి విద్యార్థులలో మానసికోల్లాసాన్ని నింపే అరుదైన సాంస్కృతిక క్రీడా భాండాగారం భగవాన్ సత్యసాయి సన్నిధిలో నేడు గుభాలించనుంది. 41వ వార్షిక సాంస్కృతిక క్రీడా సమ్మేళనానికి హిల్‌వ్యూ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది. శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ సకలం సిద్ధం చేసింది. సహజసిద్ధమైన వాతావరణం, జాలువారే ప్రకృతి కొండలు, సర్వమతాలు ప్రతిబింభించే దేవుళ్ళ ప్రతిమలు, చుట్టూ విద్యాలయాలు, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రతిబింభించే జాతీయ పతాకాల రెపరెపల నడుమ, విశాలమైన మైదానం, సర్వాంగ సుందరంగా సాంస్కృతిక క్రీడా సమేళనానికి వేదిక అయ్యింది. శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో అనంతపురం, బెంగుళూరు, వైట్‌ఫీల్డ్ బృందావనం, మద్దనహళ్ళి, పుట్టపర్తి క్యాంపస్‌ల నుండి శ్రీసత్యసాయి ప్రైమరీ, హయ్యర్, సెకండరీ, ఈశ్వరమ్మ విద్యాలయాల వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అనతికాలంలో అసాధారణమైన సాంస్కృతిక క్రీడా పాటవాలు ప్రదర్శించేందుకు సంసిద్ధులయ్యారు. భారతీయ సాంస్కృతిని, ప్రతిభింభించే కళాప్రదర్శనలు, నాట్య, నృత్యాలు, వివిధ దేశాల సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా విన్యాసాలు, జిమ్నాస్టిక్స్, మార్షల్ ఆర్ట్స్, కరాటే, కర్రసాము, కత్తిసాము, బంగీజంప్, లాంగ్‌జంప్, బైక్‌రేస్‌లు, అగ్ని కీలల ప్రదర్శనలు, ఒళ్ళు గగుర్పొడిచే సాహసోపేత విన్యాసాలు, కన్నులు మిరమిట్లు గొలిపే విద్యుత్‌దీప కాంతులీనే ప్రదర్శనలు, ఔరా అనిపించే ముద్దులొలికే చిన్నారుల చిట్టిపొట్టి ప్రదర్శనలతో అశేష సాయి భక్తులను, ప్రేక్షకులను అలరించేందుకు సంసిద్ధులయ్యారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధుల బృందం, సాయి విద్యార్థులు, సేవాదళ్ సభ్యులు అహోరాత్రులు కష్టించి ఆహుతులను అలరించి ఈ మహదవకాశాన్ని కల్పించిన భగవాన్ సత్యసాయి బాబాకు కృతజ్ఞతలు చాటిచెప్పేందుకు సాయి విద్యార్థులు ఉర్రూతలూగుతున్నారు. బుధవారం ఉదయం 08:00 గంటల నుండి 10:30 గంటల వరకు, మధ్యాహ్నం 04:00 గంటల నుండి సాయంత్రి 06:30 గంటల వరకు సాంస్కృతిక క్రీడా విన్యాసాలు నిర్వహించనున్నారు.

ఆర్ఎంపి డాక్టర్లకు కాసులే కాసులు

- చోద్యం చూస్తున్న అధికారులు.. నలిగిపోతున్న గ్రామీణ ప్రజలు

బొమ్మనహాళ్, జనవరి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆర్ఎంపి డాక్టర్లు సీజనల్ వ్యాధుల పట్ల రోగులతో నిత్ యం కిటకిటలాడుతున్నారని, ఆర్ఎంపిలకు కాసుల పంట పండిందని స్థానికులు అంటున్నారు. దీర్ఘ కాలిక రోగాలైన ఎలాంటి రోగాలు వచ్చినా సెలిన్ బాటిల్ ఎక్కించడం, నిరుపేదల నుంచి భారీగా వసూలు చేస్తూ పేద రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అందరికీ ఆరోగ్యం కాపాడాలని ప్రతి సచివాలయంలో మందులు ఉంచినా సమయపాలన లేక పోవడంతో నిరుపేదలందరూ ఆర్ఎంపిలపై ఆధారపడితే ఎలాంటి సౌకర్యాలు వారి వద్ద లేకపోయినా కనీసం ప్రాథమిక సౌకర్యాలు లేకుండా రోగులకు దుస్తులపైనే సూదులు వేయడం, నేలపై పడుకోబెట్టి సెలిన్ బాటిల్ ఎక్కించడం, రోగం మించిపోతే 108కి ఫోన్ చేయడం, పేదల సంక్షేమం కాదు రోగులకు క్షోభకు గురి చేస్తున్నారని స్థానిక ులు అన్నారు. పుట్టగొడుగుల్లా వెలిసిన ఆర్ఎంపిలు, అరకొర విద్యబ్యాసంతో రోగులతో చెలగాటం ఆడినా అధికారుల పర్యవేక్షణ కరువై పేదల ప్రాణాలు హరి అంటున్నాయి. ఆర్ఎంపిలకు ఒక సంవత్సరం ఎక్కడైనా శిక్షణ పొంది ఉండాలని డిగ్రీ చదివి ఉండాలని, క్లినిక్‌లో మౌలిక సదుపాయాలు ఉండాలన్న ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలి శాంపిల్ మందులు, కాలం చెల్లిన మందులు ఇస్తూ రోగులతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎంపిలు మందులు, సూదులు, వేయడం తప్పా సెలెన్ బాటిల్స్ పెట్టరాదు. గర్భవతులు, పసి పిల్లలను పరీక్షించరాదన్న నిబంధన లు ఉన్నా అవి అమలు చేయడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలతో చెలగా టం ఆడుతున్న ఆర్ఎంపిలను వారి చదువును బట్టి క్లినిక్‌లు పెట్టాలని మం డల ప్రజలు కోరారు.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం అమలు చేశారు. అందులో 1000 రూపా యలు పైబడిన వారు కూడా ఆరోగ్యశ్రీ పథకానికి అర్హులని ముఖ్యమ ంత్రిప్ర కటించారు. ప్రభుత్వం ఇన్ని సౌకరార్యలు కల్పిస్తున్నా ప్రజలు ఆరోగ్య ఉపకేం ద్రాల్లో కానీ, గ్రామాల్లోని ఆశా వర్కర్ల వద్దగాని, 24 గంల పిహెచ్ సీలలో కానీ ఆరోగ్యాన్ని పరిక్షించుకోవాలని, ఆరోగ్యం క్షీణిస్తే ఆరోగ్యశ్రీ కింద అర్హు లుగా ప్రకటించి మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందిస్తుందని ప్రజలు అంటు న్నారు. ముఖ్యమంత్రి మరెన్నో రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తించే విధంగా చేశారని కావున రోగులు ఈ అవకాశాన్ని ఎందుకు వినియోగించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు.

మహోన్నత వ్యక్తులను గౌరవించకపోతే సమాజం క్షమించలేదు

- ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం పునర్ ప్రతిష్టించే వరకు పోరాటం ఉధృతం చేస్తాం - రౌండ్ టేబుల్ సమావేశంలో కుల, ప్రజా సంఘాల నాయకులతో విస్తృత చర్చలు - అనంతపురం అర్బన్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

మహోన్నత వ్యక్తులను గౌరవించక పోతే సమాజం క్షమించదని అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం పున:ప్రతిష్టపై చర్చావేదిక కార్యక్రమం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. స్వాగతోపన్యాసం కెపి నారాయణస్వామి చేయగా, ఉపాధ్యక్షులుగా కేశవనాయక్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం అర్బన్ టిడిపి మాజీ ఎమ్మెల్యేప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం పున:ప్రతిష్టాపనకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాకే ఫాదర్‌విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం పార్టీలకు అతీతంగా ఆనాడు జిల్లా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతోపాటు మంత్రులనుకూడా పిలిచి అవే సంస్థ ద్వారా సొంత ఖర్చులతో విగ్రహాన్ని స్థాపిచామని,రోడ్డు వెడల్పులో భాగంగా ఇగ్రహం తొలగించారని, తిరిగి పున:ప్రతిష్టించమంటే రాజకీయాలు చేస్తున్నావని అంటున్నారని, ప్రజాస్వామ్యంలో అభ్యర్థిస్తే నేరమా అని ప్రశ్నించారు. జనవరి 5న ప్రతిష్టించుకోమని కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తే దళిత సంఘాల ఆధ ్వర్యంలో పూజలు చేస్తుంటే వారికి సంఘీభావంగా అక్కడికి వెళ్తే నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేశారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ, ఇతర పార్టీల నేతలు

విగ్రహాన్ని వెంటనే ప్రతిష్టించాలి : నాగరాజు సిపిఎం నాయకులు

జిల్లాలో అనగారిన వర్గాల కోసం తన జీవితమంతా కృషి చేసిన ఫెర్రర్ విగ్రహాన్ని వెంటనే పున:ప్రతిష్టించాలి.

ఆయన సేవలు అమోఘం : సురేష్ కాంగ్రెస్ నాయకులు

ఆయన చేసిన సేవలు అమోఘమని, పనికి మాలిన వాళ్లకు విగ్రహాలు పెడుతున్నారని, జిల్లాలో పేదరికం రూపుమాపిన ఒక వ్యక్తిని గౌరవించకపోవడం అన్యాయమన్నారు.

అరెస్టు చేయడం దుర్మార్గం : సిపిఐ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు

ఆ మహానీయుడు కట్టించిన ఇళ్లలోనే నేడు ఉన్నానని, అటువంటి వారి విగ్రహం పున:ప్రతిష్టించకపోవడం దుర్మార్గమని, వెంటనే అనుమతులు మంజూరు చేసి విగ్రహం పెట్టాలని కోరారు.

యధావిధిగా విగ్రహాలను పున:ప్రతిష్టించాలి : రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు నాగరాజు

విగ్రహాన్ని యధావిధంగా పున:ప్రతిష్టించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య యుతంగా ప్రభుత్వం సాగడం లేదని నిరంకుశ ప్రభుత్వం నడుస్తోందని పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్ట కోసం అండగా ఉంటామని పేర్కొన్నారు. నగరంలో తొలగించిన అన్ని విగ్రహాలను ప్రతిష్టించాలని, లేకపోతే మేమే ప్రతిష్టిస్తామన్నారు.

02ATP27_02ATP27.qxd 10-01-2023 PM 10:27 Page 1

పంచాయతీ అభివృద్ధిపై సమీక్ష

సమీక్ష సమావేశంలో క్యాలెండర్లు పంపిణీ చేస్తున్న సర్పంచు

డి.హిరేహాళ్ జనవరి 10 ప్రభాత వార్త : మండలంలోని గొడిసెలపల్లిల్లో సర్పంచు రాళ్ళ రామలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై సభ్యులతో కలసి సమీక్ష సమావేశం జరిగింది. సర్పంచు సలహాదారులు రాళ్ళ తిమ్మారెడ్డి సర్పంచుతో కలసి పంచాయతీ వార్డు సభ్యులకు సర్పంచుగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటివరకు పంచాయతీలో జరిగిన అభివృద్ధి, చేపట్టిన పనులు, పూర్తి చేసిన పనులు, పూర్తి కావాల్సిన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు తదితర అంశాలు వివరించారు. అనంతరం అందరి సమక్షంలో రెండవ విడత ఇళ్ళు పట్టాల పంపిణీ, అభివృద్ధి పనులు తెలియజేసే నూతన క్యాలెండరు ఆవిష్కరణ, సచివాలయ కన్వీనర్లకు అభినందనలు, వాలంటీర్ల సందేహాలపై నివృత్తి లాంటివి చేపట్టారు. ఇందులో మండల ఉపసర్పంచు బోయ నారాయణ, మండల ఉపాధ్యక్షరాలు అనిత, వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయ సబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫేస్ హాజరు తొలగించండి

- అంగన్‌వాడీ టీచర్లు

మెమోరాండం అందిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, జనవరి 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో తహశీల్దారు కార్యాలయంలో రాతపూర్వకమైన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఫేస్ హాజరు తొలగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రభుత్వం టిఎ, డిఎలు రద్దు చేసిందని వాటిని వెంటనే కొనసాగించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఏర్పాటు చేయాలన్నారు. నేడు నిత్యవసర ధరలు దృష్టిలో ఉంచుకుని కనీస వేతనం 26వేలు పెంచాలని పదవీ విరమణ బెనిఫిట్స్ 5 లక్షలకు నిర్ధారణ చేయాలని, వైఎస్ఆర్ సంపూర్ణ ఆహార పథకం మెస్‌చార్జీలు పెంచాలని, మూడు నెలల నుంచి ఆయిల్, కోడిగుడ్లు నిలిపివేశారని, వాటిని వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూనియన్ నాయకురాలు లావణ్య, సెక్టార్ లీడర్ గౌరమ్మ, శకుంతల, మంజుల, రాధిక, జడమ్మతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఎరడికెరలో కొల్లాపురమ్మ జాతర

బ్రహ్మసముద్రం జనవరి 10 ప్రభాతవార్త, : మండలంలోని ఎరడికెరలో గ్రామదేవత కొల్లాపురమ్మ జాతరను గ్రామస్తులు, గ్రామపెద్దలు సమక్షంలో గ్రామదేవత ఉత్సవ విగ్రహంను గ్రామ విదుల్లో ఉరేగించి జల్దికి తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బక్తుల కోర్కెలుతీర్చేకొంగు బంగారంగా ప్రజలు పూజలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి బలిదానం, బోనాలు సమర్పించి ఉట్లమాను కార్యక్రం నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు

జీఓ నెం 01 వెంటనే రద్దుచేయండి సిఐటీయూ

వినతి పత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

బ్రహ్మసముద్రం జనవరి 10 ప్రభాతవార్త, : జీఓ నెం 01 వెంటనే రద్దు చేయాలని సిఐటీయూ అధ్యక్షరంలో అంగన్‌వాడి కార్యకర్తలు అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసనలు చేశారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ నెం01 లో ప్రతిరోజు ఫేసెల్‌యాప్ ద్వారా అటనెన్స్ ర్యాలీలు, సభలు రద్దువంటి కార్యక్రమాలను నిర్బం దించే జీఓను వెంటనే రద్దుచేయాలని నిరసనలు తెలిపిన అనంతరం డివ్యూటీ తహశీల్దార్‌కు వినతీ పత్రం అందించారు

అక్రమంగా తరలిస్తున్న స్టోర్ బియ్యం పట్టివేత

శెట్టూరు, జనవరి 10 ప్రభాతవార్త :

రామగిరి పిఎస్ ఎస్ఐ పి.జనార్ధన్‌నాయుడు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో రామగిరి మండలం ఎగువపల్లి చెక్ పోస్టు వద్దరెవెన్యూ అధికారులు, మా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా తనిఖీలో పిడిఎస్ బియ్యంను అక్రమంగా కర్ణాటక రాష్ట్రం పావగడకు తరలిస్తున్న సోమగారి వినోద్‌కుమార్‌రెడ్డి (32), తండ్రి బాల్‌నాగిరెడ్డి, యర్రగుట్ల (గ్రా), గార్లదిన్నె మండలం, దుబ్బరి నరేష్ (28), తండ్రి డి.గోవిందు, తగరకుంట గ్రామం కనగానపల్లి, గడిదమ్మ గంగమ్మ (40), భర్త శ్రీరాములు, సనప గ్రామం, ఆత్మకూరు మండలం ముగ్గురుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి అశోక్‌లే లాండ్ గూడ్స్ వాహనం, గూడ్స్ ఆటోలలో 99 బస్తాలు, 4570 కెజిల స్టోర్ బియ్యాన్ని సీజ్ చేయడమైంది. వారి మీద రామగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమదు చేసినట్లు తెలిపారు.

నేడు వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలు

కొత్తచెరువు, జనవరి 10, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులో స్వతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలను పుట్టపర్తి రహదారిలో నిర్వహిస్తున్నట్లు కొత్తచెరువు వడ్డెర సంఘం నాయకులు తెలియజేశారు. తొలుత వడ్డెర వీధిలోని పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి ర్యాలీగా టిటిడి కల్యాణమండపం వరకు ర్యాలీగా వచ్చి పుట్టపర్తి రహదారిలో వడ్డె ఓబన్న చిత్రపటాన్ని ఉంచి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తు వడ్డెర సోదరులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జగనన్న నవరత్నాల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తచెరువు, జనవరి 10, ప్రభాతవార్త

పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముద్రింపజేసిన జగనన్న నవరత్నాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొత్తచెరువులోని పంచాయతీ కార్యాలయం నందు మండల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్లను ఇంటింటికి వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు వైకాపా నాయకులు తెలియజేశారు.

సంక్షేమ సారథి జగన్

వార్డులో పర్యటిస్తున్న ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, జనవరి 10 ప్రభాత వార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ రథసారథి అని ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 27వవార్డులో ఎంఎల్‌సి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

19 నుండి ప్రజాభిప్రాయసేకరణ

హిందూపురం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త :

ఈ నెల 19 నుండి 21వతేదీ వరకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి పేర్కొన్నారు. ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా వున్న ఎగ్జిక్యూటీవ్ కార్యాలయంలో జరిగే ప్రజాభిప్రాయసేకరణకు హిందూపురం డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వినియోగదారులు పాల్గొని 2023-24 ఏడాదికి సంబంధించి టారిఫ్ పెంపుదలపై తమ అభిప్రాయాలను తెలపాలని ఆయన పేర్కొన్నారు.

వైకాపా ప్రభుత్వంలో పేరుకు నవరత్నాలు దోచుకునేందుకు నవ మార్గాలు

- మాకొడికి గ్రామంలో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలోఉన్నం హనుమంతరాయ చౌదరి

ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని మాకొడికి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి, గత తెలుగు దేశం ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. అమ్మా మంత్రిగారు ప్రస్తుతం మీ ప్రభుత్వంలో నవరత్నాలు అని పేరు పెట్టి సంక్షేమ పథకాలు అందిస్తున్నామంటూనే దోచుకునేందుకు నవ మార్గాలు ఎంచుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు నిత్యం అవసరమైన నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ఇప్పటికే నాలుగేళ్లు పూర్తవుతున్నా ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసుకుని సంబరబడుతున్నారని దుయ్యబట్టారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ కరపత్రాలలో వారి సమస్యలు రాసుకుంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్‌జి శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డికె రామాంజినేయులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గురుప్రసాద్, పాలబండ్ల తిప్పారెడ్డి, దండా వెంకటేషులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌గొని శ్రీనివాసరెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు గొర్ల గోవిందరాజులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాళ్ల అనంతపురం నాగరాజు, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు మారుతికుమార్, మాజీ మండల పార్టీప్రధాన కార్యదర్శి రంగప్ప, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిమ్మరాజు, 13వ వార్డు అధ్యక్షులు రామాంజి, ఇటుకల రామాంజినేయులు, కొత్తూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కర్లకుంట ఆంజినేయులు, పాలబండ్ల, రామన్న, మంజునాథ్‌రెడ్డి, బసవరాజు, గొళ్లరాము, మునీర్, కునే సాయినాథ్, నీలకంఠప్ప, చంద్రమౌళి, హనుమంతు మాకొడికి వడ్డేఎల్లప్ప, పివి ప్రసాద్, కరిడిపల్లి శీన, తోపురు పాలయ్య, తూమాటి పాలయ్య చాకలి శీనప్ప, మాకొడికి వడ్డి శీన, వెంకటన్న, వీరాంజినేయులు, కరియన్న, దాసన్న, వడ్డీ రెడ్డప్ప, బొచ్చుపల్లి పాతన్న, రాధాకృష్ణ, సన్న ఈరన్న, దుర్గప్ప, చాకలి కిష్టప్ప, వీరేష్, లేపాక్షి, ప్రభాకర్, ఎస్‌వి వీరాంజినేయులు, వన్నూరుస్వామి, రామన్న, తిప్పేస్వామి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెదేపా సీనియర్ నేత గఫూర్‌సాబ్ మృతి

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జనవరి 10, ప్రభాతవార్త

గఫూర్‌సాబ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న సామకోటి ఆదినారాయణ

కొత్తచెరువు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, మాజీ స్టోర్ డీలర్, కేశాపురం గ్రామ మసీదు ముతవల్లి గఫూర్ సాబ్ సోమవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆయన స్వగృహానికి వెళ్ళి మృతదేహానికిమంగళవారం నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గఫూర్‌సాబ్ మరణం పార్టీకి తీరనిలోటని, పార్టీలో ఎన్నోయేళ్ళుగా క్రీయాశీలక కార్యకర్తగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడినటువంటి ఒక ముస్లిం మైనారిటీకి చెందిన గఫూర్‌సాబ్ మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో కొడపగానిపల్లి శివ, శంకర, నరసన్న, రామకృష్ణ, హుసేన్, బేకరీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

పుట్టపర్తిటౌన్, జనవరి 10, ప్రభాతవార్త

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. మగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వినియోగదారుల కోసం 10 మంది కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌లతో గ్రెటెడ్‌కాల్ సెంటర్ టోల్‌ఫ్రీ నెంబర్ 1967తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పౌరసరఫరా శాఖ ద్వారా నిత్యవసర వస్తువులు సకాలంలో అందించడమే ధ్యేయంగా ఈ కాల్ సెంటర్లు పని చేస్తాయన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పౌరసరఫరాల శాఖ 18004250082, 1967 రాష్ట్ర ఆహార కమీషన్ 18004252388-155235, తూనికలు కొలతల శాఖ 180042542002-1967కు ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కాల్ సెంటర్లు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రి 06:00 గంటల వరకు పని చేస్తాయని, ప్రజలు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన సేవలు అందుకోవచ్చని, అవినీతికి తావు లేకుండా ఉపయోగించుకోవచ్చన్నారు.

సిఐటియు అఖిలభారత మహాసభలకు తరలిరండి

బుక్కపట్నంరూరల్, జనవరి 10,ప్రభాతవార్త

ఈ నెల 18 నుండి 22వ తేది వరకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు నందు జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల సిఐటియునాయకులు కోరారు. అఖిలభారత కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాలలో సిఐటియు జెండావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలియజేశారు. ఈ మేరకు సిఐటియు జిల్లా నాయకులు గౌస్‌లాజం, పైపల్లి గంగాధర్, బ్యాళ్ళ అంజి, అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు మనెమ్మ, యశోద, అనంతమ్మ, సివిల్ సప్లై హమాలివర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాందాసు, కె.నాగభూషణ, కె.ఎస్.గౌస్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం కార్పోరేటర్లకు దోచిపెడుతూ, పేదలు, కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్పోరేట్ విధానాలకు అనుకూలంగా ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి బ్రిటీష్ కాలం నాటి చీకటి జీవోలను తీసుకువచ్చి ఉద్యోగ కార్మిక ప్రజాలందరికీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ జీవోని వెంటనే ఉపసంహరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తిలో జెండావిష్కరణ, కొత్తచెరువులోని జెండాఆవిష్కరణ, తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా, బుక్కపట్నంలో జెండావిష్కరణతో పాటు సివిల్ సప్లై గోడౌన్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీతో వెళ్ళి ధర్నా నిర్వహించినట్లు తెలియజేశారు.

సచివాలయ ఉద్యోగుల ధాతృత్వం

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జనవరి 10, ప్రభాతవార్త

బాధితునికి ఆర్థిక సహాయం అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

పుట్టపర్తి మండలం వెంగళమ్మచెరువు గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని కొత్తచెరువు మండల సచివాలయ ఉద్యోగులు స్పందిస్తూ మంగళవారం ఆయన వైద్యసేవల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. అందులో భాగంగా గత కొద్దికాలంగా దినపత్రికలలో ప్రచురితమైనకథనాల మేరకు వెంగళమ్మచెరువుకు చెందిన రమేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సంఘటన తెలుసుకున్న సచివాలయ ఉద్యోగులు మానవతా దృక్పథంతో స్పందిస్తూ ఆయనకు ఆర్థిక సహాయం చేయాలన్న సత్సంకల్పంతో కొత్తచెరువు మండలానికి చెందిన సచివాలయ ఉద్యోగులు రూ.23,200లను అతనికి మంగళవారం కొత్తచెరువు-1 గ్రామ సచివాలయం నందు ఆర్థిక సహాయంను అందజేశారు. సచివాలయ ఉద్యోగులు ధాతృత్వం చాటు కోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

డైట్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

బోగి మంటలు వేసిన దృశ్యం

కొత్తచెరువు, జనవరి 10, ప్రభాతవార్త

బుక్కపట్నం డైట్ కళాశాల నందు డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు సంక్రాంతి సంబరాలను మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునయ్య విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాయిలకు కబడ్డీ పోటీలు అమ్మాయిలకు కుర్చీల ఆట, టగ్‌ఆఫ్‌వార్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో రంగవల్లులు పోటీతో ప్రారంభమయ్యింది. తదనంతరి విద్యార్థులు వరియ ఉపాధ్యాయులతో కలసి పాలు పొంగించి, భోగి మంటల చుట్టూ నృత్యం చేశారు. సంక్రాంతి సందర్భంగా పొంగల్ వండి ప్రసాదంగా అందించారు. అనంతరం మధ్యాహ్నం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మునెయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్లు లక్ష్మినారాయణ, శ్రీనివాస్ ప్రసాద్, అస్లం బాషా, గోవిందరాజులు, హరినాథ్ రెడ్డి, రాధిక, సురేష్‌బాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఆడపిల్లలకు అవకాశాలు కల్పిస్తే ఆకాశమే హద్దుగా రాణిస్తారు..!

-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ

-లింగ వివక్ష పీసీ పీఎన్‌డీటీ చట్టంపై అవగాహన సదస్సు

ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త

మగ పిల్లలతో సమానంగా ఆడ పిల్లలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశమే హద్దుగా అన్నిరంగాల్లోనూ రాణిస్తారని ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా లింగ వివక్షను అరికట్టడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పీసీ పీఎన్‌డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశంలో మగ వారితో పోల్చితే ఆడవారి సంఖ్య తగ్గిపోతోందని ఇందుకు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు, బ్రూణ హత్యలే కారణమన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, జీవించనిద్దాం..చదివిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రిపుల్ యియియి విభాగాధిపతి వై.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె.వెంకటేష్‌నాయక్, రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సీఓ భగవాన్‌దాస్, ఆరోగ్య సిబ్బంది హిమబిందు, సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ

ఫేస్‌యాప్ రద్దు చేయాలి

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జనవరి 10 ప్రభాత వార్త : ఫేస్‌యాప్ రద్దు చేయాలని అంగన్‌వాడి వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ అంగన్‌వాడివర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. అంగన్ వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. లబ్దిదారులకు అందచేసే పౌష్టికాహారం క్వాంటిటీ పెంచాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, వ్యవసాయకార్మిక సంఘం అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, అంగన్‌వాడి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభరాణి, వనజ, రామతులసి, దేవి, పద్మావతి, ఈశ్వరమ్మ, ఆటో యూనియన్ నాయకులు రహమతుల్లా, ఖలీమ్, అంకుల్, స్వచ్ఛభారత్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

మృతి చెందిన ఆదినారాయణరెడ్డి

గోరంట్ల, జనవరి 10 ప్రభాతవార్త : అనారోగ్యానికి గురైన వ్యక్తి పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. ధర్మవరం మండలం కనుముక్కల గ్రామానికి చెందిన ఆదినారాయణరెడ్డి (65) గత 8 సంవత్సరాలుగా గోరంట్లలోని వినాయకనగర్‌లో నివాసం వుంటున్నారు. అతనికి ఆస్తమా, షుగర్, చర్మవ్యాధులతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటుండి నొప్పులకు తట్టుకోలేక మద్యం సేవించే అలవాటు చేసుకున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆదినారాయణరెడ్డి సోమవారం రాత్రి తనతో తెచ్చుకున్న పురుగులమందు సేవించగా భార్య రామచంద్రమ్మ మూత్రవిసర్జనకు బయటకు వచ్చి చూడగా భర్త మంచంపై నుండి కిందపడి అపస్మారకస్థితిలో వుండగా అతన్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య రామచంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉచిత బియ్యంకు డబ్బులు వసూళ్లు చేయడంతో గ్రామస్తుల ఆగ్రహం

నిరసన తెలుపుతున్న దృశ్యం

చిలమత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే ఉచిత రేషన్ బియ్యానికి ఎండియు వాహనదారుడు డబ్బులు వసూలు చేస్తున్నాడని ఉచితం బియ్యం కదా అని ప్రజలు నిలదీస్తే బుకాయిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని చేనేపల్లి గ్రామస్తులు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. స్పందించిన ఆర్ఐ దుర్గేష్, విఆర్ఒ ప్రవీణ్‌కుమార్‌లు అక్కడికి చేరుకుని లబ్దిదారులకు సూచించారు. తమ వద్ద వున్న బియ్యానికి డబ్బులు వసూళ్లుచేయడంతో పాటు కందిపప్పు 68 రూపాయలకు ఇవ్వాల్సి వుండగా 75 రూపాయలు వసూలు చేస్తున్నాడని ఆర్ఐకి వివరించారు. వాహనదారుడు కూడా తప్పుచేశానని ఒప్పుకోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని సూచించారు. అవినీతికి పాల్పడిన ఎండియు ఆపరేటర్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాద చేస్తే ఉన్నతాధికారులకు పంపి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, అక్కులప్ప, నీరగంటి చౌడప్ప, నరసింహప్ప, టిడిపి నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, ఐటిడిపి నాగరాజు, నరేంద్ర, గంగప్ప, జయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా " ఎర్రమట్టి " త్రవ్వకాలపై జిల్లా భూ గనుల శాఖ అధికారులు దాడి

- ఒక టిప్పర్, ఒక హిటాచి వాహనాలు సీజ్

- దాదాపు రూ.13లక్షల మేర జరిమానా విధింపు..?

అక్రమంగా " ఎర్రమట్టి " త్రవ్వకాలు చేస్తున్న ప్రదేశంలో సీజ్ చేయబడిన వాహనాలు.

గుంతకల్లు, జనవరి 10 ప్రభాతవార్త : గుంతకల్లు పట్టణ శివారు ప్రాంతంలో పలువురు అక్రమంగా " ఎర్రమట్

అంగన్‌వాడివర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 10 ప్రభాతవార్త

అంగన్‌వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్ప్‌ర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ సుమతికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అంగన్‌వాడివర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలన్నారు. పర్యవేక్షణ పేరుతో వేధింపుల ఆపాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేయాలని, రిటైర్‌మెంట్‌బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని, వేతనంతో సగం పెన్షన్ ఇవ్వాలని, సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్‌వైజర్ పోస్టుల్లో వయోపరిమతి తొలగించాలని, హెల్పర్ల ప్రమోషన్‌ను 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలన్నారు. ర్యాలీలు, సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్-1ని రద్దు చేయాలని కోరుతూ వారు తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు.

స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో టెక్ విద్యార్థుల ప్రతిభ

తాడిపత్రిరూరల్, జనవరి 10 ప్రభాతవార్త

ప్రతిభ చూపిన విద్యార్థులతో యాజమాన్యం

ఈ నెల 5 నుండి 7వతేదీ వరకు ఎటిపి పాలిటెక్నిక్ కళాశాల వారు నిర్వహించిన రీజినల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 6 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఇందులో 800 మీటర్ల పరుగుపందెంలో మొదటి బహుమతి భానుతేజ, ట్రిపుల్‌జంప్ క్రీడలో రెండవ బహుమతి అన్వేష్, లాంగ్‌జంప్‌లో మూడవ బహుమతి సంతోష్ సాధించారు. అంతేకాకుండా షటిల్‌లో రెండవ బహుమతి షమీర్‌బాష, హైజంప్‌లో మూడవ బహుమతి నితిన్ కైవశం చేసుకున్నారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి అభినందించారు. క్రీడలు వల్ల మనోవికాసం పెరుగుతుందని, తమ కళాశాలలో చదువుతో పాటు క్రీడల్లో చేయూతనిస్తామని డిఒఎ నటరాజేశ్వర్‌రెడ్డి తెలియచేస్తూ రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సురేష్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ భానుప్రసాద్, విభాగాధిపతి రఘునాథరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న గృహాలను ఏర్పాటు చేసుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

యాడికి, జనవరి 10 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన లబ్దిదారులు తమకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లను నిర్మించుకోవాలని తహశీల్దార్ అలెగ్జాండర్ తెలిపారు. యాడికిలో మంగళవారం ఎంపిడిఒ సమావేశపు భవనంలో తహశీల్దార్ అలెగా ్జండర్, ఎంపిడిఒ వెంకటేష్ ఆధ్వర్యంలో మండల వ్యాప్త సచివాలయం సిబ్బంది, ఇంజనీర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారు జగనన్న గృహాల ఏర్పాటుకు ముందుకు రావాలని, ప్రభుత్వం, అధికారుల సమన్వయంతో జగనన్న కాలనీలను ఏర్పాటు చేయనున్నట్లు ఇందుకు అందరి సహకారం అవసరమని వారు తెలిపారు. సచివాలయం ఇంజనీర్లు మాట్లాడుతూ కేవలం లక్ష 80 వేల రూపాయలతో ఇంటి నిర్మాణం అసాధ్యమని లబ్దిదారులు ఈ మొత్తంతో ఇళ్లు నిర్మించుకోవడానికి అనాసక్తితో వున్నారన్నారు. వారికి అవగాహన కల్పించాల్సిందిగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఇంజనీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించారంటూ ఫిర్యాదు

గాండ్లపెంట, జనవరి 10, ప్రభాతవార్త:

తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

గాండ్లపెంట రెవెన్యూ పొలంలోని ఎలుగుటివారి పల్లి వద్దగల సర్వేనెంబర్ 1579 లోని 1.93 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన లోకనాథ్‌రెడ్డి ఆక్రమించారంటూ మంగళవారం తహసిల్దార్ రవికుమార్‌కు బిజేపి నాయకులు పిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన ప్రదేశాన్ని మండల బిజేపి నాయకులు ఆనంద్ తదితరులు వెళ్ళి పరిశీలించారు. అనంతరం బీజేపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదీనంలోని భూమిని జేసిబితో చదును చేసినట్లు తహసిల్దార్‌కు తెలియజేశారు. కావున గ్రామ కంఠంలోని ప్రభుత్వ భూమిని పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాల్సిందిగా తహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఆదిరెడ్డి, వెంకటేష్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో గ్రామపెద్ద మృతి

రామకృష్ణ (ఫైల్‌ఫోటో)

అమడగూరు, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని గుండువారిపల్లి పంచాయతీ గాజులపల్లి గ్రామానికి చెందిన ఒ.రామకృష్ణ (70) అనే గ్రామపెద్ద గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బంధువులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున తరలివచ్చి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.

డ్రైవర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

యల్లనూరు, జనవరి 10 ప్రభాతవార్త

తహశీల్దార్ రమాదేవి

ఇంటింటికి వెళ్లి రేషన్ బియ్యం పంపిణీ చేసే రెండు మినీట్రక్కులకు సంబంధించి డ్రైవర్ పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయని తహశీల్దార్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆయా ట్రక్కుల డ్రైవర్లు తమ విధుల నుండి తప్పుకోవడంతో కార్డుదారులు రేషన్‌షాపుకు వెళ్లి రేషన్ తీసుకుంటున్నారన్నారు. ఇందులో ఒక ట్రక్కు పరిధిలో అచ్చుతాపురం, కోడుమూర్తి, చిలమకూరు, బొప్పేపల్లి, కూచువారిపల్లి గ్రామాలు, మరో ట్రక్కు పరిధిలో కొత్తపల్లి, దంతలపల్లి, నీర్జాంపల్లి, చింతకాయమంద వున్నాయన్నారు. కావునా ఆసక్తిగల వారు మినీట్రక్కుల డ్రైవర్ పోస్టులకు తహశీల్దార్ కార్యాలయం లేదా ఎంపిడిఒ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు.

రాయలసీమ స్కూల్‌లో ముగ్గుల పోటీలు

బహుమతి అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని రాయలసీమ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినిలు, విద్యార్థుల తల్లులకు, టీచర్స్‌కు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్‌కు బహుమతులు అందచేశారు. ఇందులో పేరెంట్స్ విభాగంలో మొదటి బహుమతి గీతాంజలి, రెండవ బహుమతి కె.శ్రీదేవి, మూడవ బహుమతి బి.శ్రీదేవి సాధించారు. టీచర్స్ విభాగంలో మొదటి బహుమతి వి.హేమ, రెండవ బహుమతి కె.మారుతి, మూడవ బహుమతి పి.చంద్రకళ కైవశం చేసుకున్నారు. గెలుపొందిన వారికి పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రమేష్‌రెడ్డి బహుమతులు అందచేశారు. అలాగే విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, జనవరి 10 ప్రభాతవార్త

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో మంగళవారం యాడికి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు తన జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకు రాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు హరీష్, వెంకటేష్, బాలకొత్తరాయుడు, బాలవెంకట్, నాసిర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పంటకోత ప్రయోగాలు

పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సంబులపూలకుంట, జనవరి 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధనియానిచెరువు ఆర్‌బికే పరిధిలోని గోవిందురాజులపల్లిలో ఆర్.సిద్దాడ్డి, పెదారంపల్లిలో వెంకటసుబ్బయ్య, పుల్లగూరవాండ్లపల్లిలో పి.పెద్దగంగయ్యలకు సంబంధించి కందిపంటకు సంబంధించి ఆయా రైతుల పొలాల్లో మండల వ్యవసాయాధికారి లోకేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో పంట కోత ప్రయోగాలు నిర్వహించడం జరిగింది . దిగుబడి అంచనా 2 క్వింటాళ్ళు /ఎకరాకు రావచ్చని ఇది ఆ గ్రామం యొక్క సాధారణ దిగుబడి (4 క్వింటాళ్ళ/ ఎకరా) కంటే తక్కువగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ వారు, ఆర్‌బికే అధికారి నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సంరక్షణ బిల్లులు మంజూరు చేయాలి

ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పుట్లూరు, జనవరి 10 ప్రభాతవార్త

ఉపాధి హామి ద్వారా డ్రైల్యాండ్ హార్టికల్చర్ పథకం కింద రైతులకు సంరక్షణ బిల్లులు మంజూరు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం ఎంపిడిఒ యోగానందరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని చిన్న, సన్నకారు రైతులు డ్రైల్యాండ్ హార్టికల్చర్ పథకం కింద మామిడి, బత్తాయి మొక్కలు నాటుకోవడం జరిగిందన్నారు. వాటి సంరక్షణ కొరకు రెండు సంవత్సరాలుగా బిల్లులు మంజూరు కావడంలేదన్నారు. వైసిపి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. దాదాపు 200 మందికిపైగా రైతులకు బిల్లులు రాలేదన్నారు. కేంద్రం నిధులు ఇచ్చినా కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టించిందన్నారు. కావునా రైతులకు డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద బిల్లులు వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, కార్యకర్తలు, రైతులు నాగమల్లారెడ్డి, నాగలింగేశ్వరరెడ్డి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధిని మరిచిన ప్రభుత్వం

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

గాండ్లపెంట, జనవరి 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అవినీతి అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యమని టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్‌బాను ఆరోపించారు. ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గొడ్డువెలగల గ్రామంలో టిడిపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలు వివరించారు. ముఖ్యంగా నిత్యవసర సరుకులన్నీ విపరీతంగా పెంచేసి ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. అంతేకాకుండా రాష్ట్రంలో గ్యాస్ ధరలు పూర్తిగా పెంచేశారని తెలియజేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం దీపం పథకం క్రింద పేద ప్రజలకు తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్‌లు అందజేసిన విషయాన్ని టిడిపి నాయకులు గుర్తుచేశారు. అంతేకాకుండా సంక్రాంతి, రంజాన్ పండుగ వచ్చిందంటే టిడిపి ప్రభుత్వం బ్యాగ్ నిండా సరుకులు ఇచ్చేవారని గుర్తుచేశారు. అలాగే ముస్లిం మైనార్టీల్లోని పేదలకు ఇస్తున్న దుల్హన్ పథకం, ముజావర్లకు ఇస్తున్న జీతాలను నేటి ప్రభుత్వంపూర్తిగా విస్మరించిందని పర్వీన్ బాను తెలియజేశారు. అనంతరం జీడి మేకలపల్లి, చెరువు వాండ్లపల్లి, నీరుకుంట్లపల్లి, వంకలోపల్లి, పల్లివాండ్లపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వైకాపా నాయకులు చౌకబారు విమర్శలు ప్రక్కనపెట్టి అభివృద్ధికి పాటుపడాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపిపి గంగరాజు, మాజీ సర్పంచ్ ప్రసాద్, ఎంపిటిసి జయరామ కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి కంబయ్య, టిడిపి నాయకులు నరసింహులు, రాజేంద్రబాబు, వీరమనాయుడు, నాగేంద్ర, దాసిరెడ్డి, సుశీలమ్మ, ఫాతిమా, చంద్ర, వెంకటేష్, దాదాపీర్, ఆంజినేయులు,నగేష్, శేఖర్, చిరంజీవి, తాజుద్దీన్, రంగస్వామిరెడ్డి, ఆత్మ, ఆంజినాయక్, పవన్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

అంగన్‌వాడివర్కర్ల ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

వినతిపత్రం అందచేస్తున్న అంగన్‌వాడివర్కర్లు

అమడగూరు, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని అంగన్‌వాడివర్కర్లు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడివర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. లబ్దిదారులకు అందచేసే పౌష్టికాహారం క్వాంటిటీ పెంచాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, హెల్పర్ల ప్రమోషన్ వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, అంగన్‌వాడి సెంటర్ల పర్యవేక్షణ పేర్లతో వేధింపులు ఆపాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడివర్కర్లు డి.పద్మావతి, కృష్ణమ్మ, అరుణ, పద్మావతి, భారతి, సుగుణమ్మ, మమత, అరుణజ్యోతి, శాంతాబాయి, సరస్వతి, రమాదేవి, ప్రశాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దుకాణదారులకు నోటీసులు

అమడగూరు, జనవరి 10 ప్రభాతవార్త

నోటీసులు అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని చిల్లర దుకాణదారులకు సచివాలయం పంచాయతీ కార్యదర్శి చంద్ర మంగళ వారం నోటీసులు అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు ప్రభుత్వ అనుమతులు లైసెన్స్ ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వుండాలన్నారు. ప్రతి దుకాణాన్ని వాటి వ్యాపారాన్ని బట్టి ప్రతి సంవత్సరం కొంత డబ్బులు ప్రభుత్వానికి చెల్లించాలని, అలా కట్టని యెడల వాటిని రద్దు పరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, దుకాణయజమానులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నాడు

ఫిర్యాదు చేస్తున్న వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు

తాడిపత్రిఅర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ ఉద్యోగి వంగనూరు సూరి తన విధులకు హాజరు కాకుండా జీతం తీసుకుంటూ మున్సిపాలిటీకి నష్టం చేకూర్చే విధంగా వ్యవహరించాడని, అందుకు తాము అతన్ని ప్రశ్నించగా తమపై దాడి చేశారంటూ అక్రమ కేసు బనాయించడం వల్ల మంగళవారం వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం, కౌన్సిలర్లు జింక లక్ష్మిదేవి, రేష్మపర్వీన్, విజయ్‌కుమార్, షెక్షావలి, రాబర్ట్, మల్లికార్జున పట్టణ పోలీసుస్టేషన్‌కు హాజరై 41ఎ నోటీసు తీసుకున్నారు.

బిసిల రాజ్యాధికారమే ధ్యేయం

పెద్దపప్పూరు, జనవరి 10 ప్రభాతవార్త

బిసిల రాజ్యాధికారమే ధ్యేయమని జాతీయ చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు నీలూరి రుషింగప్ప పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కృష్ణాస్వామి దేవాలయంలో బిసి నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసిల ఐకమత్యం కావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో చేతి వృత్తిల ఐక్యవేదిక పార్టీ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బిసిలు ఐకమత్యంతో మన హక్కుల కోసం మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలంటే మన బిసిలను పోటీ చేయించి గెలిపించుకోవాలన్నారు. అనంతరం బిసి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం రామచంద్ర, బిసి మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫకృద్దిన్, బిసి సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, జక్క రమేష్, నగరం బ్రహ్మయ్య, హుసేన్‌పీరా, చేనేత నాయకులు శేఖర్, నాగరాజు, ధన, ఆంజనేయులు, రంగా, బిసి నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం: ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

ఎమ్మెల్యేను పూలమాలలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

తనకల్లు, జనవరి 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలసముద్రం గ్రామ సచివాలయ పరిధిలోని మారప్పగారిపల్లి, బాలసముద్రం, శివాజీపురం గ్రామ నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేను గ్రామ ప్రజలు పూమాలలతో, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి గపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి సంక్షమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన కొన్ని సమస్యలు సిమెంట్ రోడ్డులు వేయించాలని ఎమ్మెల్యే గారిని అడగగా ఎక్కడ అవసరమో గుర్తించి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఇల్లులేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తాము కాబట్టి అసవరం ఉన్న ప్రతి ఒక్కరికీ పొజీషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని విఆర్ఓను ఆదేశించారు. జగన్‌మోహన్ రెడ్డి తన సుధీర్ఘ పాదయాత్రలో ప్రజా సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని అన్నింటిని గుర్తించి అధికారంలోకి వచ్చిన తరువాత అనాడు ఏవైతే ప్రజలకు హామీ ఇచ్చారో వాటన్నిటినీ తూచా తప్పకుండా అమలుపరిచారన్నారు. ఎటువంటి వివక్షత లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకొని ప్రతి ఒక్క లబ్దిదారునికి సంక్షేమ పథకాలు వాలంటీర్‌ల ద్వారా ఇంటివద్దకే చేరవేయడం జరుగుంతన్నదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేస్తున్న మేలును చూసి ఓర్వలేని చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ పూల నరసింహులు, తహసిల్దార్ మధునాయక్, యుఓఆర్‌డి ఆనందయ్య, వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, ఆర్‌డబ్ల్యుఎస జేఈ, కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, పోలం సిద్దారెడ్డి, మైనార్టీ నాయకుడు బావాఫక్రుద్దీన్, మొబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, రహంతుల్లా, శంకర్‌రెడ్డి, పూల శీన, తాహీర్, గౌస్‌పీర్, అయూబ్, మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణమ్మ, యువ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు సురేష్ రెడ్డి, శైలజ, చిన్నపరెడ్డి, రామ చంద్రారెడ్డి, మునేనాయక్, ఎంపిటీసలు హిమధరెడ్డి, నాగలక్ష్మమ్మ, వెంకట సుబ్బమ్మ,అగ్రి అడ్వైజరీ చైర్మెన్ కొండా మల్లికార్జున,రమేష్‌నాయక్, గణేష్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, ఆనంద్‌రెడ్డి, రెడ్డిపీరా, రామకృష్ణ, ఓబులేసు, శంకర్, దాదాపీర్, ముస్కిన్, సోషల్‌మీడియా సోదరులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుప్తనిధుల వేటగాళ్ళు అరెస్ట్

వేటగాళ్ళ నుండి స్వాధీనం చేసుకున్న వాటిని చూపిస్తున్న ఎస్సై, సిబ్బంది

తనకల్లు, జనవరి 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చెక్కవారిపల్లి గ్రామం సమీపంలోని కోదండరాముని గుడిలో గుప్తనిధులు త్రవ్వుతుండగా గ్రామస్తులకు శబ్దాలు వినపడటంతో అక్కడికి వెళ్ళి చూడగా గుప్తనిధుల వేటగాళ్ళనీ అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఎస్సై రాంభూపాల్ యాదవ్ వెంటనే స్పందించి తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని గుప్తనిధులు వేటగాళ్ళను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై రామ్‌భూపాల్‌యాదవ్ మాట్లాడుతూ 8 మంది గుప్తనిధుల వేటగాళ్ళను అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కంచరవాండ్లపల్లికి చెందిన దేవన్నగారి సుధాకర్, బిల్లూరుకు చెందిన చెరువుల ప్రేమ్ కుమార్, గీతలవారిపల్లికి చెందిన ఎర్రగుంట్ల సోమిరెడ్డి, చెక్కవారిపల్లికి చెందిన వేమనారాయణ, కదిరి టౌన్‌కు చెందిన షేక్ సర్దార్, దొన్నికోటవారిపల్లికి చెందిన షేక్ అహ్మద్ భాషా, ప్రొద్దుటూరు టౌన్‌కు చెందిన షేక్ బావాఫక్రుద్దీన్, వెలుగోడు గ్రామానికి చెందిన షేక్ అరిఫ్ హుస్సేన్‌లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. పారిపోయిన ముద్దాయి కంచవాళ్ళపల్లికి చెందిన రాజేష్, చెక్కవారిపల్లికి చెందిన బాలకృష్ణలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు. గుప్తనిధుల వేటగాళ్ళు కోదండ రామస్వామి గుడి గోపురంపై కలశం పెట్టి గుప్తనిధుల కోసం ప్రయత్నించారని ఆయన తెలిపారు. వీరు వద్ద నుండి ఒక కారు , రెండు ద్విచక్రవాహనాలు రెండు బ్యాటరీ, ఒకటి 100 మీటర్ల కరెంట్ వైర్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంభూపాల్‌యాదవ్ తెలిపారు.

గ్రామాల్లో ప్రశాంతంగా జీవించాలి

యల్లనూరు, జనవరి 10 ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించాలని ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి, పాతపల్లి, వెన్నపూసపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. చిన్న చిన్న సమస్యలకు గొడవలు పడరాదన్నారు. ఘర్షణలకు తావులేకుండా ఐకమత్యంతో వుండాలన్నారు. గ్రూప్ రాజకీయాలు చేయడం, ఫ్యాక్షన్ కార్యకలాపాలు కొనసాగించడం వంటివి చేయరాదన్నారు. అలా కాకుండా చట్టాన్ని అతిక్రమిస్తే తమదైన శైలిలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

CHANGE OF NAME

I, MUBASHARA (OLD NAME) W/O PAMIDI DANDIA TANVEER AHMED, #26-4-1823, RTC COLONY, HINDUPUR-515201, SRI SATHYA SAI DIST, ANDHRA PRADESH CHANGING MY NAME FROM MUBASHARA (OLD NAME) TO **PAMIDI DANDIA MUBASHARA** (NEW NAME). HENCEFORTH, I AM BEING CALLED AS **PAMIDI DANDIA MUBASHARA** FOR ALL PURPOSES.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

1.	Tender Notice No. (GGMP)	396/G

04ATP10_04ATP10.qxd 10-01-2023 PM 10:35 Page 1

కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేస్తాం

- పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

అనంతపురం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేస్తామని పిసిసి అధ్యక్షు లు గిడుగు రుద్రరాజు కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ఒక బలమైన శక్తిగా రూపొందిస్తామని రాష్ట్రంలో ఎన్నో ఏళ్లు అధికారం కొనా సగించి ఎన్నో సంక్షమ్ర పథకాలతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మారుపేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా రూపొందించిందని సంక్షేమ పథకాల్లో పేదలకు అండగా ఉన్న కాం గ్రెస్ పార్టీ ప్రజల హృదయాల్లో ఇప్పటికీ మసులుతుందని జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రజలకు ముఖ్యంగా దళిత బడుగు బల హీన వర్గాల అభ్యున్నతి కోసం రూపొందించిన ఈ పథకం దేశంలో అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో ప్రారం భించడం గర్వకారణమని గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇప్పుడు ప్రజలకు ఒక బతుకు బండిగా మారిందని పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ లాంటి పథకం కాంగ్రెస్ పార్టీని ఈ దేశంలో పేద ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలిచే అపూర్వ పథకంగా ఇప్పుడు పేరుగాంచిందని ఇటువంటి అనేక సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ రూపొందించి పేద ప్రజల హృదయాల్లో స్థానం గెలుచుకున్న కేంద్రంలో అధికారం కోల్పోయిన ప్రజల హృదయాల్లో ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పు డు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామ పంచాయితీలను జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని గ్రామ పంచాయితీలను అభివృద్ధి దిశలో నడపడానికి రాజీవ్ గాంధీ రూపొందించిన కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయితీలకు వచ్చే నిధులను దారి మళ్లించి గ్రామ పం చాయి తీలలో అభివృద్ధి లేకుండా సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేయ డం జరిగిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీ మైనార్టీ తదితర కులాల అభివృద్ధికి అందించే నిధులను సైతం వారి అభివృద్ధికి ఉపయోగించకుండా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించడం దారుణమని పేర్కొ న్నారు. జనవరి 26 నుంచి రెండు నెలల పా టు రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి వెళ్లి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను కాం గ్రెస్ పార్టీ శ్రేణులతో ముఖాముఖి నిర్వహించడానికి తగిన ప్రణాళిక రూపొందించామని తద్వారా కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ఒక బలమైన శక్తిగా రూపొందించడానికి కార్యక్రమాలని తమ కార్యకర్తలకు చేరువ చేస్తామని రాష్ట్రంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని అధికారం వైపు నడిపిస్తామని చెప్పారు. భారత జోడో యాత్ర ఒక చారిత్రక రాజకీయ దేశంలోని ప్రజా సమస్యలపై ఎక్కువ పెట్టిన ఒక సందేశమని రాజీవ్ గాంధీ కలలు కన్న భారతదేశాన్ని గుర్తుకు తెచ్చే విధంగా రాహుల్ గాంధీ యాత్ర సాగుతోందని ప్రజలు ఈ యాత్రను అపు రూపంగా స్వాగతిస్తున్న తీరుతో ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని చూపిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీకి ఎన్నికలలో ఏ పార్టీతోనో పొత్తులు ఉండవని 175 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశానికి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ ఫార్టీ నేతలు దాదాగాంధీ, సాకే శంకర్, జంగా గౌతం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

మీ పాలనలో అరాచకం.. మా పాలనలో అభివృద్ధి

- మా వెంట వస్తే.. నారాయణపురం అభివృద్ధిని చూపిస్తాం

- ప్రభాకర్ చౌదరి తీరుపై వైసీపీ నేత ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ధ్వజం

అనంతపురం సిటీ, జనవరి 10 ప్రభాతవార్త

ఐదేళ్ల టీడీపీ పాలనలో అరాచకాలు జరిగితే మూడున్నరేళ్ల వైసీపీ పాల నలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి జరు గుతోందని, వైసీపీ యువ నేత ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నా రు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి నారాయణపురం పంచాయితీ లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అభివృద్ధి చేయలేదని తన పాలనలోనే అభివృద్ధి చేశానని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా వైకాపా కార్యాల యంలో మంగళవారం నారాయణపురం పంచాయితీ వైసీపీ నేతలు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మధన్‌మో హన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐదేళ్ల టీడీపీ పాలనలో అరాచక వాదులను ప్రభా కర్‌చౌదరి వెంట పెట్టుకున్నారని ఆరోపించారు. నారాయణపురం పంచాయితీలో ప్రభా కర్‌చౌదరి అనుచరులు కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను అక్ర మంగా కబ్జాలు చేసి అమ్ముకున్నారని ఆరోపించారు. ఏ నాడూ నియోజ కవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా గ్రూపులతోనే ప్రభాకర్‌చౌదరి ఐదేళ్ల కాలం గడి పారని విమర్శించారు. నేడు అందుకు భిన్నంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అవినీతికి ఆస్కారం లేకుండా ముడున్నరేళ్ల పాలనలో కోట్లా ది రూపాయల అభివృద్ధి పనులను ఒక్క నారాయణపురం పంచాయితీలోనే చేపట్టారని పేర్కొన్నారు. నేడు నారాయణపురంలో ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలతోపాటు సచివలయ భవనాలు, ఆర్‌బికెలు హెల్త్ సెంటర్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, మా వెంట ప్రభాకర్ చౌదరి వస్తే నారాయణపురం పంచాయితీలో జరు గుతున్న అభివృద్ధి ఏమిటో చూపి స్తామని సవాల్ విసిరారు. అదే విధంగా నాగిరెడ్డిపల్లికి తాగు నీటి ని అందించానని చెబుతున్నా రని, ఆ పనులు చేసిన కాంట్రాక్ట ర్లతో వైసీపీ ప్రభుత్వం వచ్చాక బిల్లులు అందాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభాకర్ చౌదరి వాస్త వాలు మాట్లాడాలని ఆయన సూచించారు. కేవలం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నారాయణపురం పంచాయితీపై కపట ప్రేమ చూపిస్తే నమ్మే పరి స్థితుల్లో ప్రజలు లేరని ప్రభాకర్‌చౌదరి గుర్తించుకోవాలన్నారు. నారాయ ణపురం పంచాయితీలో జరుగు తున్న అభివృద్ధి పట్ల పంచాయితీ ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా వైసీపీ వెంట అనంత వెంకటరామిరెడ్డికి మద్దతుగా నారాయణపురం పంచాయితీ ప్రజలు ఉంటారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు ఉమ్మడి జగన్‌మో హన్‌రెడ్డి, వైసీపీ నేతలు మల్లెల వేణుగోపాల్, రామసుబ్బారెడ్డి, సత్యన్న, పురుషోత్తంరెడ్డి, ఎంపిటిసి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

వైసీపీ పాలనలోనే నాయీబ్రాహ్మణుల సంక్షేమం

- నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు

అనంతపురం సిటీ, జనవరి 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే నాయీబ్రాహ్మణుల కుటుం బాలకు న్యాయం జరుగుతోందని నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీని వాసులు పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో మంగళవారం ఆ యన విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయీబ్రాహ్మ ణుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అందులో భాగంగా నాయీ బ్రాహ్మణులకు షాపు నిర్వహించేందుకు రూ.10వేలు అందం చడంతోపాటు, 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని గుర్తు చేశారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబునాయుడు సమస్యలు చెప్పు కునేం దుకు వెళ్లిన నాయీ బ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తామని బెదిరించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. అందుకు భిన్నంగా నేడు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సంక్షేమ పథకాల్లోనూ నాయీబ్రాహ్మణులకు లబ్ది చేకూర్చుతు న్నార న్నారు. నాయీబ్రాహ్మణులకు అందుతున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేతలు అసత్య ప్రచా రాలు చేస్తున్నారని విమర్శించా రు. టీడీపీ పాలనలో, వైసీపీ పాలనలో నాయీబ్రాహ్మణు ల కు అందుతున్న సంక్షేమంపై చర్చకు సిద్ధమా అని టీడీపీ నేతలకు ఆయన సవాల్ విసి రారు. టీడీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా నాయీబ్రా హ్మ ణులు వారిని నమ్మరని, నాయీబ్రాహ్మణులంతా వైసీపీ వెంటనే నడు స్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ యోజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు శివ, సేవా సంఘం అధ్యక్షులు బంకు శీనా, రామాంజి, నగేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు

సంక్రాంతి పండుగకు ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే జిల్లా ప్రజలకు విజ్ఞప్తి - జిల్లా ఎస్పీ డాక్టర్ పకీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ వేళ పిల్లలకు సెలవులు రావడం తో చాలా మంది సొం తూళ్లకు వెళ్లడం సర్వ సాధార ణం అని దొంగలు ఇదే అదునుగా భావించి చోరీలకు పాల్పడే అవకాశముందని గమనించాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటన ద్వారా ప్రజలకు సూచి ంచారు. పండుగకు ఊరికి వెళ్తున్న ప్రజలు విలు వైన వస్తువులు, ఆభరణాలను ఇంట్లో పెట్టుకోకూడదు, బ్యాంకుల్లో సురక్షితం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలు వినియోగించుకోవాలన్నారు. సింక్రాంతి నేపథ్యంలో దొంగతనాల నియ ంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాం అన్నారు. పండుగకు ఊరెళ్లిన సమాచా రం సోషియల్ మీడియాలో పోస్టు చేయకుండా ఉండటమే మంచిదన్నారు. బస్సుల్లో ప్రయాణించే వారు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రను అఖండ మెజార్టీతో గెలిపించండి

- నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ రవిరాజ్

గార్లదిన్నె,

జనవరి 10 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో బిజెపి నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ ముకు ందాపురం రవిరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి అనంతరం క్యాలెండ ర్‌ను ఆవిష్కరణ చేశారు. శింగన మల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ ముకుందాపురం రవిరాజ్ అధ్యక్షతన, శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో కన్వీనర్ మిట్టా రాజా పాల్గొనడం జరిగింది. గార్లదిన్నె మండలంలో శాసనమండలి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర పట్టభద్రుల ఓటు వేసి గెలిపించవలసిందిగా తెలియజేశారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలకు గార్లదిన్నె మండల బూత్‌కమిటీ కూడా ఏర్పాటు చేసి ఈ బూత్ కమిటీకి అధ్యక్షుడిగా మురళీ నాయక్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్ర మంలో భారతీయ జనతాపార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుష్పరాజ్, ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కదిరప్ప, విహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు పుల్లన్న, దప్పు కళాకారుల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు, బిజెపి మండల ఉపా ధ్యక్షులు కళాకారుల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు గోపాల్, దేవతము, పరమే, సూరి, సుధాకర్, శంకర్, ఓబుల ప్ప, నరసింహులు, బూదేడు రామాం జినేయులు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు పండుగలు

- కిడ్స్ కేవ్ ప్లేస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు - ముఖ్యఅతిథులుగా హాజరైన కమీషనర్, తహశీల్దార్

తాడిపత్రిఅర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు పండుగలని అధికారులు పేర్కొన్నారు. పట్టణంలోని సంజీవనగర్ మొదటి రోడ్డులో వున్న కిడ్స్ కేవ్ ప్లేస్కూల్‌లో మంగళవారం సంక్రాంతి సంబరాలను ఘన ంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ మునివేలు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, డిప్యూటి తహశీల్దార్ రాజాలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సంక్రాంతి పండుగను పురస్క రించుకుని ప్లే స్కూల్ కరస్పాండెంట్ సోముల అనితారెడ్డి ఆధ్వ ర్యంలో రంగవల్లుల పోటీలను విద్యార్థుల తల్లులకు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక కార్య క్రమాలు, ఆటపాటలు అందరిని అలరించాయి. అనంతరం వారు మాట్లా డుతూ ప్రస్తుత సమాజంలో ఉరు కులు పరుగుల జీవితంలో పరిగెడుతున్న ప్రజలకు పండుగలు ఎంతో ఆహ్లా దాన్ని పంచుతాయన్నారు. తమ చిన్ననాటి తనంలో పండుగలకు ఎక్కడెక్కడి నుండో బంధువులు ఇంటికి వచ్చేవారని, రకకరాల పిండివంటలు, ఇళ్లంతా సందడిగా బంధువుల చేరికతో పండుగను ఆసాంతం ఎంతో సంతోష ంగా జరుపుకునే వాళ్లమన్నారు. పూర్వం రోజుల మాదిరిగా కాకపోయినా మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుం టున్న అందరిని అభినందించాల్సిన అవసరం వుందన్నారు. చిన్ననాటి నుండి పాఠశాలల్లో ఇలాంటి పండుగలను గుర్తు చేసుకుంటూ ము ందస్తుగా ఆయా పండుగల సంబరాలను నిర్వహించడం వల్ల భవి ష్యత్తులో ఎన్నో తరాల పాటు మన పండుగలను జరుపుకునే అవకాశం వుంటుంద న్నారు. వీటి వల్ల మన తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు కళలను కాపాడుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదప డతాయన్నారు. సాంస్కృతిక కార్య క్రమాల్లో ఆటపాటలతో అలరించిన చిన్నారులను హాజరైన అధికారులు అభినం దించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వా రికి పాఠశాల నిర్వాహ కులు ఏర్పాటు చేసిన బహుమతులను వారు అందచే శారు. కార్యక్రమానికి హాజరైన అధికారులను పాఠశాల యాజమాన్యం శాలు వాలతో ఘనంగా సన్మానించారు.

బహుమతి అందచేస్తున్న అధికారులు

కమీషనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీ చైతన్యలో సంక్రాంతి సంబరాలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 10 ప్రభాతవార్త

శ్రీచైతన్యలో ముందస్తు సంక్రా ంతి సంబరాలను ఏజిఎం సుబ్బా రెడ్డి ప్రారం భించారు. ఈ సంద ర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడు తూ .. సూర్యుడు మకర రాశిలో మా రిన రోజు మనకి మకర సం క్రాం తి వస్తుంది. ఈ పండు గను మన రెండు తెలుగు రాష్ట్రాలు, మూడు రోజులు సంప్రదాయ పద్ధతిలో ఘనంగా జరుపుకుంటారు. ముఖ్యంగా భోగి మంటలు గాలిపటాలు ఎగురవేయడం ఈ పండుగ యొక్క ప్రత్యేకత కనుమ పండుగ రోజు రైతులందరూ గోవులను పూజిస్తారు అని విద్యార్థులకు తెలి పారు. పాఠశాల ఆవరణంలో భోగి మంటలు చిన్న పిల్లల హరిదాసు వంటి సాంప్రదాయ వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ తబస్సుం అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస రావు, ఏఓ గోపాల్, డీన్లు రుషిబాల, అప్పలనాయుడు, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీర జ్ భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కరుణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎంఎస్ రాజు ఎక్కడున్నాడో సమాధానం చెప్పాలి

- అంబేద్కర్ విగ్రహంఎదుట దళిత సంఘాలు ఆందోళన

అనంతపురం న్యూటౌన్,

జనవరి 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకేంద్రంలోని డాక్ట ర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం దళిత సంఘాల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భం గా నాయకులు మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో కావలి కార్యక్రమానికి వెళ్తున్న ఎం ఎస్‌రాజుని సోమవారం రాత్రి పోలీ సు లు రౌడీల్లా అర్ధరాత్రి సమయం విం జు మూరు వద్ద రోడ్డుకు బైకులు అడ్డుపెట్టి ఆపి అరెస్టు చేయడంతోపాటు దా దాపు 15 గంటలు కావస్తున్నా ఎంఎస్ రాజు ఎక్కడున్నాడో ఆచూకీ తెలప డం లేదన్నారు. రాజు ఉద్యమ నాయకుడు, ప్రజా నాయకుడని, అలాంటి వ్యక్తి శాంతియుతంగా నిరసన చేయడానికి వెళ్తుంటే ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. అరెస్టు చేసినప్పటికీ ఆచూకీ లేకుండా చేశారన్నారు. ఎంఎస్‌రా జు టెర్రరిస్టు కాదు, ఉద్యమ నాయకుడన్నారు. ఎంఎస్.రాజుకు ఏమైనా జరి గిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎంఎస్‌రాజు ఆచూకీ తెల పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఎక్కడికక్కడ రహదారుల ను నిర్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పెద్దన్న, కెపి నారాయణస్వామి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

గ్రామ సచివాలయాలు ఆకస్మిక తనిఖీ

శింగనమల,

జనవరి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకం చెరువు, సోదనపల్లి, శింగనమల గ్రామ సచివాల యాలను మంగళవారం అనంతపురం డివిజన్, డివిజనల్ అభివృద్ధి అధికారి ఓబులమ్మ ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె సచివాల య సిబ్బందితో మాట్లాడుతూ.. సచివా లయ సిబ్బంది సమయ పాలన పాటిం చాలని, అర్హులైన వారంద ్‌రికీ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఆమె వెంట ఎంపిడిఓ నిర్మలాకు మారి, ఈఓ ఆర్డి శివనారాయణరెడ్డిలు పాల్గొన్నారు. శింగనమల గ్రామ సచివాలయం తనిఖీ సమయంలో పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, విఆర్ఓలు ఎరితాతయ్య, సోషియల్ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జయశ్రీ, ఎఎన్ఎం శైలజా, మహిళా పోలీసు హరిత, డిజిటల్ అసిస్టెంట్ నాయక్, తదితరులు ఉన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డిడిఓ ఓబులమ్మ

ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి విస్తృతప్రచారం

అనంతపురం సిటీ,

జనవరి 10 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. నగరంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలోపలువురు ఉపాధ్యా యులు, ఉద్యోగులను కలిసి ఎ మ్మెల్సీ ఎన్నికల్లో తనకు ప్రథమ ప్రాధాన్యతతో ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. అన్ని విధాలా అండగా ఉంటానని, మీ వాడిగా ఆశీ ర్వదించి ఆదరించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఇట్రెర్డ్ లెక్చరర్ కొం డారెడ్డి, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఆర్ ఐ భీమేష్, నాయకులు ఆయూబ్, రిజ్వాన్, షాకీర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో ప్రచారం నిర్వహిస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

ప్రజాసంక్షేమమే జగనన్న లక్ష్యం - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

గోరంట్ల, జనవరి 10 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ పరిధిలో వున్న 4వవార్డులో గల పులేరు రోడ్డు, శంకర్‌నారాయణ మిల్లు, కదిరిరోడ్డు, వాటర్‌ప్లాంట్ ఏరియా, తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్‌నారాయణను స్థానిక వైసిపి నాయకులు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గడపగ డపకు తిరుగుతూ నవర త్నాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత వుండి ఎవరైనా జగనన్న సంక్షేమ పథకాలు అంద నివారు వుంటే వాలంటీర్లను సంప్రదించి లబ్ది పొందాలని తెలియ చేశారు. పార్టీలకు అతీతంగా అర్హత వున్న ప్రతి ఒక్కరికి పథకాలు అందిం చామని ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని నిండు మన సుతో ఆశీర్వదించి 2024 ఎన్నికల్లో 175 స్థానాలు వచ్చేలా ఆశీర్వదించా లని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయ కులు, ఎంపిడిఓ రఘునాథగుప్తా, మండల సర్పంచులు అశ్వర్థరెడ్డి, ఆంజనేయులు, గంగప్ప, శ్రీరాములు, ప్రభాకర్‌రావు, ముసలరెడ్డి, నర్సిరెడ్డి, వాసు నాయక్, శ్రీనివాసులు, చిట్టా తులసికుమార్, రంగారెడ్డి, అతావు ల్లా, ఇదయతుల్లా, రామకృష్ణ, మిక్చర్ కృష్ణారెడ్డి, నబీరసూల్, సాదిక్, మండల అధికారులు, సచివాలయం సిబ్బం ది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్న ఎమ్మెల్యే

విందుకు హాజరైన బండారు శ్రావణిశ్రీ

కానుకలు అందజేస్తున్న బండారు శ్రావణిశ్రీ

టీడీపీ కార్యకర్తలతో బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బెస్త శంకర్, టీడీపీ కార్యకర్త మంగళవారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ తన అనుచరులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పా టు టీడీపీ నాయకులు పెరవలి చిదానంద నాయుడు, మాజీ మండల కన్వీ నర్ చితంబర దొర, బాబు, కురాకురాముడు, వీరాంజినేయులు, అశోక్, బో య సత్యనారాయ ణ, మట్లగొంది అనిల్, బోయ నాగరాజు, గురుగుంట్ల నారాయణస్వామి, గోపాల్, పవన్‌కుమార్, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

పి.సిద్ధరాంపురంలో పశువుల చోరి

ఆత్మకూరు జనవరి 10 ప్రభాతవార్త

మండల పరధిలోని పి.సిద్ధరాంపురం గ్రామంలో నలుగురు రైతులకు చెందిన 6 ఎనుములును సోమవారం రాత్రి పొద్దుపొయ్యాక గుర్తు తెలి యని వ్యక్తులు అపహరించుకుపోయారు.మంగళవారం ఉదయం రైతులు పశువులకు మేతవేయడానికి వెళ్లి చూసుకోగా తమ పాడి పశువులను ఎవరో అపహరించుకుపోయారని నిర్ధారించుకున్నారు.పి.సిద్ధరాంపురంకు చెందిన నారాయణస్వామి రెండు పెద్ద ఎనుము,అమృతకు చెందిన ఒక ఎనుము, చిరంజీవికి చెందిన 2 ఎనుములు,హరీష్‌కు ఒక ఎనుము,దొంగలించు కుపో యారు.ఇదే గ్రామంలో నెల క్రితం రాముకు చెందిన రెండు పెద్ద ఎను ములు దోంగలించారు.గ్రామప్రజలను ఏమార్చి పశువులను తరలిస్తున్నారని గ్రామాల్లో పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టపరిచి చోరీలు అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

వైఎస్ఆర్ టిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిస్కరించిన ఎమ్మెల్యే

కదిరి, జనవరి 10 ప్రభాతవార్త

వైఎస్ఆర్ టిఎఫ్ క్యాలెండ ర్